రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## బాలబాలికలకు వాలీబాల్ క్రీడా ప్రవేశాలకు ఎంపిక

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా యువజన మరియు క్రీడలకార్యాలయం మెయిన్ స్టేడియం వద్ద వాలీబాల్ అకాడమీలో 14 సంవత్సరల నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు లో ఉన్న తెలంగాణ రాష్ట్ర స్థానిక బాల బాలికలకు వాలీబాలు క్రీడలో ప్రవేశాలకై రాష్ట్ర స్థాయిలో క్రీడాకారుల యొక్క శారీరక మరియు క్రీడ నైపుణ్యాన్ని పరీక్షించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హన్మంత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 1న మె యిన్ స్టేడియం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉదయం 8 గంటలకు ఎంపిక నిర్వహించబడుతుందని 14, 16 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న బాలబాలికలు పుట్టిన ధ్రువీకరణ పత్రం ,స్పోర్ట్స్ అచీవ్మెం ట్ సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు,ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ పాస్ పోర్ట్ సైజు ఫోటో గ్రాప్స్,(ఒరిజినల్,జీరాక్స్) తీసుకురావాలని తెలిపారు.వాలీబాల్ అకాడమీలో ప్రవేశాల కోసం అర్హులైన క్రీడాకారులు నేరుగా సం బంధిత ధ్రువ పత్రములతో మరియు టీషర్ట్,నిక్కర్,షూ వేసుకొని డిసెంబర్ 1 జిల్లా యువజన క్రీడల కార్యాలయం,మెయిన్ స్టేడియం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉదయం 8 గంటలకు హాజరు కావలేను ఇతర వివరాలకై 7780582604ను సంప్రదించగలరు అని ఉచిత భోజనం,శిక్షణ ,వసతి సదుపాయం ఉంటుందని వెల్లడించారు.

## అన్నను కొట్టి చంపిన తమ్ముడు

**పెద్దేముల్,నవంబరు 28, ప్రభాతవార్త:** అన్నను తమ్ముడు కొట్టి చంపిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలంలోని షాషపూర్ గ్రామానికి చెందిన చౌహాన్ సురేష్(30)ను తల్లి దేవిబాయి, తాతా హరినాయక్‌లు తమతో కలిసి పత్తి తీయడానికి కూలిపనులకు రమ్మన్నారు. సురేష్ వారితో వెళ్ళకుండా తన స్నేహితులతో కలిసి చెరుకు కోయడానికి వెళ్ళాడు. తమ వెంట పత్తి తీయడానికి కూలీ పనులకు రాకుండా, స్నేహితులతో కలిసి వెళ్ళి కూలీ డబ్బులతో దావత్ చేసుకుంటావా అని కోపం పెంచుకున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జామున సుమారు 3 గంటల ప్రాంతంలో తల్లి దేవిబాయి, తాతా హరినాయక్‌లు కలిసి సురేష్‌ను పట్టుకోగా సురేష్ తమ్ముడు కుమార్ రోకలి బండతో మెడపై, వీపులో కొట్టగా కమిలిన గాయాలతో సురేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య రమావత్ జ్యోతి పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పరిగి మున్సిపల్‌లో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**పరిగి నవంబర్28,ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా నూతన అడిషనర్ కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటనలో భాగంగా మొదటిసారిగా పట్టణానికి విచ్చేసిన అడిషనల్ కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,కమిషనర్ శ్రీనివాస్ స్వాగతం పలికారు.అనంతరం పురపాలక పరిధిలోని నర్సరీలను,టి పార్కులను,క్రీడా ప్రాంగణాలను ,వెజ్ నాన్,వెజ్ మార్కెట్‌ను ,వైకుంతదామలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎదిరే కృష్ణ,నాగేశ్వర్, మునీర్,మల్లేష్, పురపాలక మేనేజర్ నరేష్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, కార్యాలయ ఉద్యోగులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 28, ప్రభాతవార్త**
ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్‌తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ఈ ప్రజావాణిలో 75ధరఖాస్తులు అందినట్లు, తెలిపారు. జిల్లా వ్యాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి సమస్యలను విన్నవించుకోవటానికి ప్రజలు రావటం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ధరఖాస్తులను పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా అధికారులు

..కీసర గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా..ఉమ్మడి రాష్ట్రం మాజీ సిఎం వైఎస్ఆర్ హయాంలో కీసరలో పేదలకు సర్వేనెంబరు 315లో ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగిందని, అయితే ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు, అయితే ఇళ్లపట్టాలు పొందిన వారు ఆ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోలేక పోయారన్నారు. అయితే ఖాళీగ ఉన్న ఆ స్థలాల్లో ఓ ప్రజాప్రతినిధితో పాటు కొందరు రియల్ ఏస్టేట్ వ్యాపారులు కబ్జాలకు పాల్పడుతున్నట్లు, పక్కనే ఉన్న పట్టా భూములను కొనుగోలు చేసి ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను కూడ కబ్జా చేసి ప్రహరీగోడలు నిర్మించి ఓగదిని నిర్మాణం చేశారని, నిర్మించిన వారిపై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు కీసరకు చెందిన నాయకపు వెంకటేశ ఫిర్యాదు చేశారు. కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లకు కూడ ఆయన ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగ శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో దేవాలయ భూములు సర్వేనెంబర్లు 639,640లలో స్థానికేతరులు వందలాది మంది అక్రమ గుడిసెలు, ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ కబ్జాలు చేస్తున్నారని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ, దేవాదాయ భూముల కబ్జాలపై తగు చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

**-పెద్ద చెరువులో 8.83లక్షల చెపపిల్లలు వదిలిన ఎమ్మెల్యే**



ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో చెపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:**
చెపల పెంపకంపై ఆదారపడిన మత్సకార కుటుంబాలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎవెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 8.83లక్షల చేపపిల్లలను సోమవారం మత్స్యకారులతో కలిసి ప్రజాప్రతినిదులు,ఎమ్మెల్యే వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సృష్టించిన చేపల పథకంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో ఈ సంవత్సరం 40లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఎడి సుకీర్తి,ఎంపిపి కృపేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి,వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి,మత్సకారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరును ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

**-ప్రజాసంక్షేమం, అభివృద్ధే తమ అంతిమ లక్ష్యం**

**-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లాలోనే తాండూరు నియోజకవర్గాన్ని ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో తాండూరు, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ మండలాల 234 మంది లబ్ధిదారులకు రూ.23 కోట్ల రూపాయిల కల్యాణ లక్ష్మి, శాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్ళి వరకు వారి సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌దేనని అన్నారు. సిఎం కేసిఆర్ ఆశీస్సులతో తాండూరు ప్రాంతానికి మొదటి విడతగా రూ.134.50 కోట్లు నిధులు



కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా బీసీ కమ్యునిటి భవనం మంజూరైన నియోజకవర్గం తాండూరు ప్రాంతమేనని అన్నారు. తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. తాండూరు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, జడ్పిటిసి ధారాసింగ్,పెద్దేముల్, యాలాల్ యంపిపిలు అనురాధరమేష్, బాలేశ్వర్ గుప్తా, యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్ చారీ,వైస్ యంపిపి మధులత శ్రీనివాస్, తాండూరు మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపా నర్సిములు,కౌన్సిలర్లు సోమశేఖర్, సంగీత, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ ఉప్పరి మహేందర్,తహసిల్దార్లు చిన్నప్పల నాయుడు, విద్యాసాగర్‌రెడ్డి, ఆర్ఐ రాజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు టి.మోహన్‌రెడ్డి,మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మాపూర్ మాజీ సర్పంచ్‌రమేష్ పాల్గొన్నారు.

## కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**-కెటిఆర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన రెడ్డి శ్రీనివాస్**



రెడ్డి శ్రీనివాస్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

**దౌల్తాబాద్,నవంబర్ 28,ప్రభాతవార్త:**
కొడంగల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.రేవంత్‌రెడ్డి ముఖ్య అనుచరుడు,కొడంగల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో సోమవారంరోజు టీఆర్ఎస్ పార్టీలో చేరారు.రెడ్డి శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి టీఆర్ఎస్ పార్టీలోకి మంత్రి కేటీఆర్ ఈ సంధర్భంగా ఆహ్వానించారు.కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,కొడంగల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రెడ్డి శ్రీనివాస్ తెలిపారు.గతంలో కూడా రెడ్డి శ్రీనివాస్ టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించి వెనక్కితగ్గి చివరకు టీఆర్ఎస్ గూటికి చేరారు.ప్రజలకు,యువతకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని ఆయ న అన్నారు.కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్,వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి,నాయకులు భగవంతు పాల్గొన్నారు.

## రూ 15లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం



ఆమనగల్లులోని 6వవార్డులో సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఆచారి, రాంపాల్‌నాయక్, దుర్గయ్య, దివ్య శ్రీకాంత్‌సింగ్

**ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీలోని 6వ వార్డులో నూతనంగా సిసిరోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. సోమవారం కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్ ఆధ్వర్యంలో జాతీయ కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు సిసిరోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 15లక్షలు వెచ్చించి 220 మీటర్ల పొడవున నిర్మాణం చేయనున్నారు. 6వవార్డులోని సాయి నగర్ కాలనీలోని పాపిశెట్టి రాము నివాసం వీధిలో ఈ నూతన సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈసంధర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ప్రజావసరాలను గుర్తించి వాటిని తీర్చడం ప్రజాప్రతినిధుల బాధ్యతగా ఆయన అభివర్ణించారు. మున్సిపాలిటీలో అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రజాభివృద్ధి పనులు నాణ్యవంతంగా ధీర్ఘకాలికంగా మన్నికతో ఉండాలని సూచించారు. అభివృద్ధిలో అన్ని ప్రాంతాలకు సముచిత న్యాయం కల్పిస్తున్నట్లు చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో 6వవార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుస్తామని కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, విక్రమ్‌రెడ్డి, దుడ్డు కృష్ణయాదవ్, విక్రమ్‌రెడ్డి, గోరటిజ్యోతి నర్సింహ్మా, సుండూరి ఝాన్సిచంద్రశేఖర్, బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్, సుజాతరాములు, కోఆప్షన్ మెంబర్లు గజ్జెయాదమ్మ, పాష, కాలనీవాసులు పాపిశెట్టి రాము, నర్సింహ్మా, పల్లె వెంకటయ్య, గజ్జె బాలకృష్ణ, పల్లె బాలయ్య, గోజె ఆనంద్, దేవ్‌సింగ్, శ్రీధర్, ఏలె కృష్ణయ్య, గుజ్జరి శ్రీనివాస్, రూపాని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతామందిర్‌లో శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



గీతామందిర్‌లోని రాధాకృష్ణుల దేవతామూర్తులు

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని గీతామందిర్‌లో సోమవారం శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో సోమవారం నుంచి డిసెంబర్ 5 వరకు శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీశివరామకోటీ జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం, ఋుత్విక్కుల హోమం, ఆధ్యాతిక ఉపన్యాసములు, కళ్యాణోత్సవాలు, అష్టోత్తరశత కలశాభిషేకం, నిత్యం అఖండ హరేరామ, హరేకృష్ణ, నామ సప్తాహం తదితర పూజాది కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈమేరకు శ్రీశి వరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు-శ్రీసదానందయోగేశ్వరులు (చింతపంటి సంజీవయ్య) ఆలయ నిర్వహకులు ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఖండవల్లి రమణాచార్యులు, ఎవిఎస్ఆర్‌కె ఆచార్యులు, యజ్ఞపూజ జగర్లపూడి రాధాకృష్ణశర్మల ఆధ్వర్యంలో ఉత్సవ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 1న ఆలయంలో సంకల్ప విష్వక్సేన పూజ, పుణ్యాహవాచం, శ్రీలక్ష్మి వెంకటేశ్వర మంటపారాధన, చతుర్వేదస్వస్తి, నిత్యోపాసన, 2న విష్వక్సేనపూజ, పుణ్యహవాచనం, అష్టోత్తరశత కలశా భిషేకం, లక్ష తులసీ నిత్యోపాసన, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం,3న ప్రణవ పతాకావిష్కరణ, గీతామందిర్‌లో అఖండ దీపారాధన, వెంకటేశ్వ రస్వామి ఆలయంలో విష్వక్సేనపూజ, పుణ్యహవాచనం, నిత్యోపాసన, వెంకటేశ్వరస్వామికి అభిషేకం, శ్రీశివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞ పూజ, సామూహిక గీతాహవనం, శ్రీఅలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం, భగవద్గీత కంఠస్థ పోటీ, అధ్యాత్మిక ఉపన్యాసాలు, 4న శివాలయంలో గీతాపారాయణం, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, స్వామికి అభిషేకం, అవభృదోత్సవం, సామూహిక గీతాహవనం, శ్రీరాధాకృష్ణుల లీలా కళ్యాణోత్సవం, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం 5న హరేరామ నామ సప్తాహం ముగింపు, యజ్ఞపూజ, సామూహిక గీతాహవనం, ఆశీర్వాద ప్రసంగాలు, పూర్హాహుతి, స్వామి పుష్పయాగోత్సవం, పవళింపుసేవ తదితర పూజలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆదర్శప్రాయుడు పూలే

**- బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాల ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతీరావ్ పూలే అని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతీరావ్ పూలే వర్ధంతిని పురస్కరించుకొని తాండూరులో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతీరావుపూలే చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అనిచివేతకు గురైతున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. ఆయన స్ఫూర్తిని గుర్తించుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. యావత్ బీసీ సమాజం ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘం కార్యదర్శి సయ్యద్ షకూర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మధులత, తాండూరు నియోజకవర్గ అధ్యక్షురాలు జ్యోతి, విజయలక్ష్మి, వివిద మండలాల అధ్యక్షులు నరేందర్, బసంత్, బాలు యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ బస్సు, నాయకులు రాధాకృష్ణ, రాము, జుంటుపల్లి వెంకట్, రమేష్ టైలర్, పరమేష్, బలరామ్, శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్, భాస్కర్, వెంకట్, రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు.

# దేవరయాంజాల్‌లో దేవాలయ భూములను కాపాడండి



జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డికి దేవరయాంజాల్ దేవాలయ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసిన దృశ్యం

**-గతంలో గుడిసెలు వేసి..అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు షురూ..**

**-కబ్జాలకు గురవుతున్న ఆలయ భూములు -కబ్జాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం**

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**



.దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు కబ్జాలకు గురువుతున్నట్లు, స్థానికేతరులు ఆలయ భూములను కబ్జాలు చేసి అక్రమంగా గుడిసెలు వేసి ఇక అక్రమంగ ఇళ్ల నిర్మాణాలు కూడ చేస్తున్నారని వెంటనే దేవాలయ భూములను కాపాడాలని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు పలువురు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వారు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్ నుంచి మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు సర్వేనెంబరు 639,640గల భూములలో సుమారు 15ఎకరాల భూమిలో వందలాది మంది స్థానికేతరులు కబ్జాలు చేసి గతంలో గుడిసెలు వేశారని, ఆ స్థలాల్లో అక్రమంగ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని దేవాలయ భూములను కాపాడాలని వారు కోరారు. ఈ సందర్భంగ తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేవాలయ భూముల కబ్జాల విషయంపై వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి స్పందించారని వెంటనే జిల్లా లా ఆఫీసర్ చంద్రావతిని పిలిపించారని పలుసార్లు పోలీస్ శాఖను ప్రొటెక్షన్ ఇవ్వాలని కోరటం జరిగిందని, కాని వాళ్లు పలు పండుగలు ఉన్నాయని చెప్పుకుంటూ దాట వేస్తూ వచ్చారని అన్నారు. దీనిపై వెంటనే తక్షణమే చర్యలు తీసుకోవటానికి శామీర్‌పేట మండల తహసీల్దార్‌కు, తూంకుంట మున్సిపల్ కమిషనర్లతో చర్చించమని ఆమెను ఆదేశించటం జరిగిందన్నారు. అదే విధంగ విద్యుత్ అధికారిని పిలిచి అక్కడ అందిస్తున్న విద్యుత్‌ను తక్షణమే నిలిపివేయాలని లేనిచో తాను కలెక్టర్‌కు తెలిపి సిఎస్ దృష్టికి తీసుకవెళతామని చెప్పినట్లు ఆయన తెలిపారు. దేవాలయ భూములు కాపాడటానికి తగు చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు జైపాల్‌రెడ్డి వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని ప్రజావాణిలో కలిసిన వారిలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మురళిగౌడ్, రాము, ఓబిసి సెల్ అధ్యక్షులు పి.లక్ష్మినారాయణ, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, నాయకులు బాబు, జగన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘ మహాసభలను విజయవంతం చేయాలి : అంజయ్య

**యాచారం, నవంబర్ 28 ప్రభాతవార్త**
ఈ నెల 29, 30 తేదీలలో కందుకూరులో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధునాతన టెక్నాలజి పేరుతో రెండుసార్లు ఫోటో తీసే విధానం కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికీ పనిచేసిన కూలీలకు డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించి, ధరణికి వచ్చిన భూ సమస్యలు పరిష్కారం కాక ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సింగారం, తాటిపర్తి, కుర్మిద్ద, నందివనపర్తి గ్రామాల రక్షిత కౌలుదారులు 1400 ఎకరాలు సాగు చేసుకుంటున్నారని, చట్టపరంగా కౌలురైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. అనేక అంశాల మీద మహాసభలో చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు రూపకల్పన చేసి అన్ని రకాల సమస్యల మీద పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

## వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలి



ఉప తహసీల్దారుకు వినత పత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెర కులస్తుల సమస్యలు పరిష్కరించాలని వడ్డెర సంఘం జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరులను బీసి జాబితాల నుంచి ఎస్‌టీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగె వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్, వడ్డెర కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే 20లక్షలు, గాయాలైతే 10 లక్షల ఎక్స్‌గ్రెషియ, వడ్డెర జనాబ ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్, ప్రతి జిల్లా కేంద్రంలో వడ్డెర కమ్యునిటి భవణం ఏర్పాటు, రాష్ట్రంలోని వడ్డెరులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరు చేయాలని ఆయన కోరారు. తమ డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, బాలకిష్టయ్య, శివ కుమార్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఆరోపణలు సరికాదు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త):** తనపై ఆర్థిక ఆరోపనలు చేయడం సరికాదని సీసీ స్వర్ణలత సోమవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న రామస్వామి తనపై అసత్యపు ఆరోపనలు చేస్తున్నారని తెలిపారు. అవకతవకలకు పాల్పడ్డట్లు నిరుపిస్తే దేనికైన సిద్ధమని అన్నారు. ఉద్యేశపూర్వకంగ ఇబ్బందులు పెట్టడం సరికాదని ఆమె పెర్కోన్నారు.

## తిరుమలేష్‌కు న్యాయం చేయాలని లాల్‌పహాడ్‌లో ధర్నా



లాల్‌పహాడ్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న నాయకులు, ప్రజలు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త):** పరిశ్రమ సిబ్బంది వేదింపులు బరించలేక ఆత్మహత్యయత్నం చేసుకుని తీవ్ర గాయాలపాలైన తిరుమలేష్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిశ్రమలో విధులు నిర్వహించిన తిరుమలేష్‌ను అసభ్యకరంగ మాట్లాడి బాదకలిగించిన మేనేజర్ మల్లికార్జున్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లాల్‌పహాడ్ చౌరస్తాలో దాదాపు నాలుగు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పరిశ్రమ యజమాన్యంతో సంప్రదింపులు చేశారు. లాల్‌పహాడ్ చౌరస్తాలో ధర్నా చేయడం వల్లన వాహనాలు బారులు తీరాయి. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

### అట్టహాసంగా ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

**ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త:** విస్తృతంగా సమాజ సేవలందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ఆమనగల్లు పట్టణంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నవీనరెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులు సుంకిరెడ్డి సుభాషినికృష్ణారెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించారు. పట్టణ సమీపంలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు ఎదురుగా నూతన వెంచర్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాగా కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల, వెల్దండ మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, యువతీయువకులు, ప్రజలు, వివిధ రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, గన్నోజు సత్యం, రచ్చ శ్రీరాములు, సురేష్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, పాపిశెట్టి రాము, పర్వతాలు, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర తదితరులు ఉన్నారు.

## సిఐఎస్ఎఫ్ ఉద్యోగికి అభినందన



భవానిని సన్మానిస్తున్న జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

**ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వంలోని సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన ఉద్యోగిని సోమవారం జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ప్రత్యేకంగా అభినందించారు. పట్టణానికి చెందిన తోట నర్సింహ్మ(మేస్త్రి) కూతురు తోట భవాని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. తండ్రితో కలిసి ఆమె ఆచారిని కలుసుకోగా ఆయన శాలువా, పూలబోకేతో అభినందించి ప్రశంసించారు. కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, దివ్య శ్రీకాంత్ సింగ్ కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, విక్రమ్‌రెడ్డి, దుడ్డు కృష్ణ యాదవ్, విక్రమ్‌రెడ్డి, గోరటిజ్యోతినర్సింహ్మా, సుందూరి ఝాన్సి చంద్రశేఖర్, భైకని యాదమ్మశ్రీశైలంయాదవ్, సుజాతరాములు, కోఆప్షన్ మెంబర్లు గజ్జెయాదమ్మ, పాష, కాలనీవాసులు పాపిశెట్టి రాము, గోజె ఆనంద్, నర్సింహ్మా, పల్లె వెంకటయ్య, గజ్జె బాలకృష్ణ, పల్లె బాలయ్య, దేవ్‌సింగ్, శ్రీధర్, ఏలె కృష్ణయ్య, గుజ్జరి శ్రీనివాస్, రూపాని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో, వీడియోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఫోటో, వీడియోగ్రాఫర్లకు ప్రభుత్వ ం చేయూతనివ్వాలని ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు కుర్వ మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి శివలింగం, నాయకులు శ్రీధర్‌గౌడ్, వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి, మండల ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.



ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుర్వ మల్లేష్

# జ్యోతిరావుపూలే దేశానికి చేసిన సేవలు మరువలేనివి



ఆమనగల్లులో జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న పలు రంగాల ప్రతినిధులు



జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త:** సామాజిక కార్యకర్తగా విశేష సేవలందించిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనలో జ్యోతిరావు సేవలు చిరస్మరణీయమన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పలు రంగాలకు చెందిన వ్యక్తులు నివాళులు అర్పించారు. పూలె చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సామాజిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వస్పుల జంగయ్య, పాపిశెట్టి రాము, గుర్రం కేశవులు, జి. సుధాకర్, కొమ్ము తిరుపతి, వర్క్యాల శేఖర్, పులికంటి మైసయ్య, రఘురాములు, వస్పుల సాయిలు, వంకేశ్వరం భీమయ్య, పూసలి పరమేశ్, గాజుల కృష్ణయ్య, లలితజ్యోతయ్య, చంద్రయ్య, దూసకంటి యాదయ్య, దప్పు మహేశ్, చిన్న మైసయ్య, ప్రభుశంకర్, కె,రాజు, జంగయ్యగౌడ్, చింతలపల్లి యాదయ్య, చంద్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపీటీసీ తమ్మలి రవీందర్ తెలిపారు. సోమవారం జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని షాబాద్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పూలే గొప్ప సంఘసంస్కర్త, ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. మహిళల విద్య కోసం ఆయన ఎంతో పోరాటం చేశారన్నారు. మహనీయుల ఆడుగుజాడల్లో నడుద్దామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అస్మత్పాప్, గౌరీశ్వర్, సాజిత్, రామస్వామి, సందీప్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ పెద్దయ్య విద్యార్థులతో కలిసి మహాత్మా జ్యోతిరావ్ పూలే 132వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల నిర్మూలన కోసం పరితపించిన వ్యక్తి పూలే అని కొనియాడారు.పూలే ఆశయాలను నేటి సమాజంలో యువత, విద్యార్థిలోకం అంతా కూడా స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాలన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,విద్యాభివృద్ధి కోసం కృషిచేసే గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే అని టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు కనుగుల మహేష్ అన్నారు.పూలే 131వ వర్ధంతి సందర్భంగా సోమవవారం ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెన్సిపాల్ బి.కృష్ణయ్య,టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భర్తాకి రాజు,వేణుగోపాల్, మహేందర్, ముత్యాలు,భుజంగచారి,నరసింహ తదితరులున్నారు.



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్, విద్యార్థులు

# ఆత్మవిశ్వాసంతో విజయం సాధించండి : సిఐ చరమందరాజు

**ఆమనగల్లు, నవంబర్28, ప్రభాతవార్త:** పోలీస్ ఉద్యోగాలకు సన్నదం అవుతున్న అభ్యర్థులు నిండైన ఆత్మవిశ్వాసంతో పాల్గొని విజయం సాధించాలని నల్లగొండ జిల్లా విజిలెన్సు సిఐ, స్నేహహస్తం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గజ్జె చరమందరాజు అన్నారు. లక్ష్య సాధన కోసం శ్రమించాలని, పోటీలో రాణించాలంటే అందులోని మెలకువలపై అవగాహన కల్గి ఉండాలని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శారీరక దేహదారుడ్య శిక్షణ తరతులను సోమవారం ఆయన సందర్శించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణ తరతులు కొనసాగుతుండగా, జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం షాట్‌ఫుట్, లాంగ్‌జంప్, హైజంప్‌లలో పాటించవలసిన మెలకువలను ఆయన స్వయంగా వివరించి ప్రదర్శించారు. ఈసందర్భంగా స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రిలిమినరి పరీక్షలలో ఉత్తీర్ణిలైన యువతీ, యువకులు కోచ్ అజీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ పొందుతున్నారు. వీరికి స్నేహహస్తం ఆధ్వర్యంలో సామాగ్రితోపాటు అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 8న జరగనున్న పరీక్షలకు అందరూ పూర్తి స్థాయిలో సన్నదనం కావాలని గజ్జె చరమందరాజు సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పెరికేటి యాదయ్య, లింగంపల్లి ఆనంద్‌కుమార్, సభ్యులు సిరందాసు జగధీశ్వర్, ప్రేమ్‌కిరణ్, పగడాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



షాట్‌ఫుట్ విసిరే విధానాన్ని చూపిస్తున్న సిఐ చరమందరాజు

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన రమేష్ గుప్తా



**నాగారం నవంబర్28,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ 4వ.వార్డు టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జూలకంటి రమేష్ గుప్తా తన అనుచరులతో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వార్డు అభివృద్ధికి సహకరించాలని రమేష్ గుప్తా వినయంతో మంత్రి మల్లారెడ్డిని కోరారు.మంత్రిని కలిసిన వారిలో జూలకంటి అశోక్ గుప్తా,హరికృష్ణ,నరేందర్ ,కెఎస్ రెడ్డి(ఎల్లం) లక్ష్మణ్,జగన్,గోపాల్,వేణు,కుమార్ గౌడ్,లావణ్య రెడ్డి,శారద సంపూర్ణ,తదితరులు కాలనీవాసులు ఉన్నారు.

## నిర్భాగ్యులకు అండగా కేఎస్ఆర్ ట్రస్ట్ : శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న శరత్ కుమార్‌రెడ్డి

**కుల్కచర్ల నవంబర్28,ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాదపడేవారికి నిర్భాగ్యులకు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘటనపల్లి గ్రామ నిరుపేద పెరాలసిస్ వ్యాదితో బాదపడుతున్న రెని అంజిలయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం 10000 రూపాయల ఆర్థికసహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకే కేఎస్ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇప్పటికే పరిగి నియోజకవర్గ పరిదిలో ఎంతో మందికి సహకారాలు అందించామని ఆయన తెలిపారు.ముప్పుందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.అనంతరం ఆయన సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి పద్మ రఘుగౌడ్,జిల్లా బిసి సంఘం నాయకులు ద్యానమోని శ్రీనివాస్,రాంచంద్రయ్య, చానలగూడెం సర్పంచ్ గండి లక్ష్మన్,తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ పద్దతిలో వరి సాగు చేసుకోవాలి



ముద్దెంగూడలో వరి క్షేత్ర దినోత్సవంలో పాల్గొన్న ఏవో వెంకటేశం

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** డ్రమ్ సీడర్ పద్దతిలో వరి సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి వెంకటేశం తెలిపారు. సోమవారం మండలం పరిధిలోని ముద్దెంగూడలో డ్రమ్ సీడర్ పద్దతిలో సాగు చేసిన వరి పంట క్షేత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రమ్ సీడర్ పద్దతిలో ఎకరానికి 10కిలోల విత్తనాలు ఆదాతో పాటు, కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. పంట కూడా నాటే పద్దతి కంటే వారం నుండి 10రోజుల ముందు కోతకు వస్తుందన్నారు. ఈ పద్దతి వలన రైతులకు మేలు జరుగుతుందని, కావున ఈ యాసంగి సీజన్‌లో కూడా ఈ పద్దతి పాటించాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు రాఘవేందర్, గీత రాజేశ్వరీ, కిరణ్మయి, సోని శ్రీ, రైతులు కూర వెంకటయ్య, నానాజిపురం లింగం, శ్రీనివాస్, శివకుమార్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## రేణురెడ్డికి ఘన సన్మానం



**తలకొండపల్లి నవంబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల రెడ్డి సేవా సంక్షేమ సంఘం మండల నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రేణు రెడ్డికి సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గాదే రేణురెడ్డి రెడ్డి సేవా సంఘం తలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నిక కాబడ్డారు.పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపకులు జి.సుధాకర్, తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన రేణు రెడ్డి దళిత పేదవర్గాల ప్రజల పక్షాన అనునిత్యం పోరాడుతాడు అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఎసి రాష్ట్ర కన్వీనర్ కొమ్ము తిరుపతి,పూలే అంబేద్కర్ జాతర రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్,జిల్లా నాయకులు దేవిడ్,మహేష్,తదితరులు ఉన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీయూటీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి దేవన్నగారి మల్లారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తాళ్లపల్లి, రేగడిదోస్వాడ,పోతుగల్, షాబాద్, సర్దార్‌నగర్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్‌కు శాశ్వత పరిష్కారం, సిపిఎస్ రద్దు, గుణాత్మక విద్య, పదోన్నతులు, బదిలీలు, 317 బాధిత, పండిత్ పీఈటీల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పాఠశాలలకు సరిపడు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌పాష, చేవెళ్ల మండల అధ్యక్షులు దయానందం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



సర్దార్‌నగర్‌లో ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లారెడ్డి

## యాదాద్రిని సందర్శించిన అయ్యప్ప స్వాములు



దైవదర్శనం అనంతరం యాద్రాద్రి ముఖద్వారంలో తాటిగడ్డం తండా అయ్యప్ప స్వాములు

**నందిగామ నవంబర్28,ప్రభాతవార్త :** అయ్యప్ప నామ స్మరణతో దేవాలయాలు పులకించిపోతున్నాయి. ఎక్కడ వెళ్లిన. ఏ గుడి వద్ద చూసిన అయ్యప్ప భక్తుల నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన అయ్యప్ప భక్తులు సోమవారం యాద్రాద్రిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.ప్రజలందరూ భాగుండాలి అందులో మెముండాలని ప్రతిన భూనారు.కొలిచే భక్తుల కోరికలు నేరవేర్చే శ్రీ లక్ష్మి నరసింహా స్వామియే అందరికి రక్ష అని ఆంకాంక్షించారు.ఈ పూజలో చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ స్వామి,వార్డు సభ్యుడు జెట్టావత్ శ్రీను నాయక్,గురుస్వామి,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,గోవింద్ నాయక్ స్వామి, స్వాములు,కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకానికి రండి

**నాగారం నవంబర్28,ప్రభాతవార్త :** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేక కల్యాణోత్సవంలో భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ.వార్డు ఈస్ట్ గాంధీనగర్‌లోని నేడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేక కళ్యాణ మహోత్సవం భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించబడును.మధ్యాహ్నం స్వామివారి అలంకరణ అర్చన కార్యక్రమం సాయంత్రం 6గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం జరుపుతారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యల్లో హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వైద్య పరికరాలు పంపిణీ




**తలకొండపల్లి నవంబర్28,ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఇన్ఫల్డ్ యుకె లయన్స్ క్లబ్ ఆమనగల్ వారి సంయుక్తం ఆధ్వర్యంలో శ్రీకాంత్ మరియు డా.సుగుణ రామ్మోహన్ ఎడ్యుకేషన్ సొసైటీ 5లక్షల రూపాయలతో ,సమకూర్చిన ఆసుపత్రి వైద్య పరికరాలు ఫర్నిచర్‌లను డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్ రావు,మందముల మాలవి,రవి చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు.ఆసుపత్రికి సంబంధించిన ఫ్రిజ్జు ఫ్రక్చర్,బెడ్స్ సర్జికల్ ఎక్విప్మెంట్ స్టేతస్కోప్ చైర్స్ టేబుల్స్ డాక్టర్ శారద అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..లైన్స్‌క్లబ్ సేవలను కొనియాడారు.నిరుపేదలకు అందజేస్తున్న సేవలను ప్రశంసించారు.గ్రామాలలో ప్రాంతాలలో ప్రజలకు వైద్యం అందేలా వైద్య పరికరాలు అందజేసిన శ్రీకాంత్ తరపున సభ్యులైన జగన్మోహన్ రావు,అరుణ దేవి,రవి కుమార్,ముందమల మాలనిలను సన్మానించారు.అనంతరం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ... ప్రాంతంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను మారవలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ గీత,సిహెచ్ఓ జ్ఞానేశ్వర్,హెచ్ఈఓ శ్రీనివాస్,పిహెచ్‌సి డాక్టర్ శారద, స్వరూప రాణి,ఎంపిహెచ్‌డబ్ల్యు రామచంద్రయ్య,డిఈవో మధు,స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు,లయన్స్ క్లబ్ జాన్ చైర్మన్ రామ్ రెడ్డి,అధ్యక్షుడు బైరి కరుణాకర్ రెడ్డి,కార్యదర్శి భాస్కర్ రెడ్డి,పిఆర్ఓ పాషా,పసుల వెంకటరెడ్డి,దోమ రాంరెడ్డి, పి.అంజయ్య, ఎం.అంజయ్య,జిల్లా చైర్మన్ పాండు రెడ్డి,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### పట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ స్కిల్స్ శిక్షణ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ స్కిల్స్ శిక్షణా తరగతులు మ్యాజిక్ బస్ ఇండియా వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంబమయ్యిందని కళాశాల ప్రెన్సిపాల్ డా॥కే.ప్రభూ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు ఈ నెల 28నుండి డిసెంబర్ 2వ తేదిన ముగుస్తుందని తెలిపారు.శిక్షణ అనంతరం 3వ తేదిన మెగా జాబ్ వేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మొదటి రోజు రిసోర్స్ పర్సన్‌గా బి రామకృష్ణ,షేక్ హబీబ్‌లు విచ్చేసి కంప్యూటర్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యత వివరించారు.కార్యక్రమంలో తెలంగాణ స్కిల్ ఆండ్ నాలెడ్జ్ సెంటర్ కొ-ఆర్డినేటర్‌గా పి.విజయ లక్ష్మి,కెరియర్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్‌గా డా॥రజిత,డా॥పి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో
# విజేతలుగా తుర్కపల్లి పాఠశాల విద్యార్థులు

**-రెండు బంగారు..రెండు కాంస్య పతకాలు కైవసం**



తుర్కపల్లిలోని సత్యశ్రీనివాస్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు నేషనల్ కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని అభినందించిన రాష్ట్ర నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుప్‌బాబ, ప్రిన్సిపల్, టీచర్ల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త** నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్- 2022 పోటీల్లో తుర్కపల్లిలోని సత్యశ్రీనివాస్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఫైనల్ పోటీల్లో విజేతలుగా నిలిచి బంగారు, కాంస్య పతకాలను సాధించారు. రెండవ రాష్ట్ర స్థాయి కరాటే-కుంగ్‌పు ఛాంపియన్ షిప్-2022 పోటీలు నగరంలోని కాచిగూడలోని విక్టోరియా ప్లే స్టేడియంలో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్- 2022 ఫైనల్ పోటీలు జరిగాయి. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని సత్యశ్రీనివాస్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు రెండు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు సంబంధితులు పేర్కొన్నారు. బంగారు పతకాలు సాధించిన వారిలో బి. బిందు, డి.శృతి కీర్తన, కాంస్య పతకాలు సాధించిన వారిలో బి.తేజ, ఎస్.నవదీప్‌లు ఉన్నట్లు తెలిపారు. ఈ పోటీలు ప్రతి ఏటా దేశవ్యాప్తంగ నిర్వహించటం జరుగుతుందన్నారు. వందకు పైగా పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు, వీరిలో తుర్కపల్లి విద్యార్థులు విజేతలుగా రాణించటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, తుర్కపల్లి గ్రామ సర్పంచు జి.కవిత వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుప్‌బాబలు పాల్గొని ఆ విద్యార్థులకు ట్రోఫీ, పతకా లను,సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలియజేశారు. దీనిలో కరాటే కోచ్ ఎస్ నరేశ్, స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ రేవోజ్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రేవోజ్ శృతి, టీచర్స్, విద్యార్థులు, జిపి బిల్‌కలెక్టర్ వెంకటేశ, పాల్గొని విజేతలను అభినందించారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Attapur Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT.A.SREE MANJULA W/O SRI A.SUNIL KUMAR** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the part and parcel of Agricutlure Farm Unit No.42, admeasuring 150-00 Square Yards or equivalent to Ac.0-01.23 Gts., in Survey Nos.302/7, 302/8, 308/8 & 303, situated at "KEERTIKA FARMS", Dasarlapally Village, Kandukur Mandal, Ranga Reddy District under Dasarlapally Grampanchayat and bounded by:

| | | |
|---|---|---|
| North | : | Farm Unit No.43 |
| South | : | Farm Unit No.41 |
| East | : | 30'-0" Wide Road |
| West | : | Farm Unit No.19 |

Security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat no. 5
Baghlingampally,
Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

## గ్రామంలో మద్యపానాన్ని నిషేధించిన సర్పంచ్



కోత్తపల్లి గ్రామంలో మద్యం నిషేదంపై తిర్మాణించిన గ్రామ సర్పంచు గ్రామస్థులు, వార్డు సభ్యులు

**కోట్‌పల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని కోత్తపల్లి గ్రామంలో యువకులు, గత కోంత కాలంగా మద్యపానంకు అలాటు పడి విచ్చలవిడిగా జల్సా చేస్తున్నారని దీంతో గ్రామస్థులు సహకారం గ్రామ సర్పంచు గోడ్డలి మల్లయ్య సోమవారం నాడు గ్రామంలో గ్రామసభ పెట్టుకొని వార్డు సభ్యులతో గ్రామంలో మద్యం అమ్మ వద్దని తిర్మాణించారు. గ్రామంలో ఒకవేళ కిరాణం షాపులో మద్యం అమ్మితే తీవ్ర పరినామాలు ఉంటాయన్నారు. ఏ షాపులోనైనా మందు అమ్మి పట్టుబడితే రూ. 5000, వేలు రూపాయలు జరిమానా వేస్తామని గ్రామసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇది గ్రామ ప్రజల బాగు కోసము ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామసభకు హజరైన స్థానిక ఎస్సై సత్యనారాయణ రాజుకు మద్యంపై తిర్మాణించిన మోమెరండం ఇవ్వడం జరిగిందని వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంబదాసు, గ్రామస్థులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలు

**-కార్యకర్తల సమావేశంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్**

**నందిగామ నవంబర్23,ప్రభాతవార్త :** విశ్వంలో మనతో పాటు జీవించే పశుపక్షాదులకు,చరాచర జీవులకు గుండే ఎలా సహాయ పడుతుందో అలాగే ఏ పార్టీ అయిన ఎదగడానికి ,బలోపేతం కావడానికి,విజయం దక్కడానికి కార్యకర్తలు మూల స్థంబాలని, వారి సేవలు వర్ణించలేనివని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి భూతుకు ఇద్దరి ఇంచార్జీ చోప్పున నియమించాలని హైకమాండ్ ఆదేశాల మేరకు సోమవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి అధ్యక్షతన ముఖ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు కేశంపేట ఎంపిపి రవిందర్ యాదవ్,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ విఠల్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్‌లు హాజరై మాట్లాడారు..ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడప గడపకు తీసుకేళ్లడం ప్రతి కార్యకర్త లక్ష్యమని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ దుందుబి మ్రోగించడం కోసం కార్యకర్తలు సైనికులా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంకపోతుల రవి,కావలి మధు,పబ్బే శ్రీశైలం, ఎలికట్ట శివ,అశోక్,గ్రామ అధ్యక్షుడు రవి,యూత్ అధ్యక్షుడు నరేందర్, మంకాల యాదయ్య,శ్రీను,రాజు,జంగయ్య,గిరి,కొత్తూరు రాజు,ఖాలేద్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్,శ్రీకాంత్, మధు, రంజిత్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఎన్ఈపి రద్దుకై కోటి సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న యుటీఎఫ్ నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్28,ప్రభాతవార్త :** టీఎస్‌యుటీఎఫ్ బొంరాస్‌పేట్ మండల శాఖ అధ్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్, ఎన్ఈపి 2020 రద్దు కొరకు కోటి సంతకాల సేకరణకార్యక్రమంలో భాగంగా సతకాల సేకరణ నిర్వహించడం జరిగిందని యుటీఎఫ్ నాయకులు రాజశేఖర్,గౌరారం గోపాల్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా (కార్)జాత కార్యక్రమం ద్వార ఉపాధ్యాయులచే సంతకాల సేకరించి రాష్ట్రపతికి నివేదిక ఇవ్వడంజరుగుతుందన్నారు.సిపిఎస్‌ను అంతం చేయాలని ఓపిఎస్‌ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు ముక్తకంఠంతో కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు వెంకటరత్నం, రాములు, మోయిజ్‌ఖాన్,పాపిరెడ్డి,బసప్ప,మల్లేషం,తదితరులు పాల్గోన్నారు.

## లబ్ధిదారులకు స్థలాలు వెంటనే కేటాయించాలి



**తలకొండపల్లి నవంబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో 2000-2001 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలలను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. గతంలో 5 మరియు 6 సర్వే నంబర్ 287 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది ఆ భూమిలో ప్లాటింగ్ చేసి లబ్ధిదారులకు ఇండ్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.గతంలో తలకొండపల్లి హనుమాన్ దేవాలయ కమిటీ ఎందరో పెద్దల సహకారంతో ఇట్టి భూమిని ఖరీదు చేసి హాస్పిటల్,మండల పరిషత్ కార్యాలయం ,మహిళా సమాఖ్య భవనం, కస్తూర్బా పాఠశాల ,తహసీల్దార్ కార్యాలయం ,పశువుల దవాఖాన ఇలా పలు కార్యాయాల నిర్మాణానికి మరియు గ్రామంలోని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం కొరకు భూమిని ఖరీదు చేసి ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది.ఈ భూమిలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కూడా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.కావున భూమిని పంచి లబ్ధిదారుకుల న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,లక్ష్మణ్ నాయక్,ఎంపిటిసిలు హేమ రాజు,రమేష్,సోని లక్యా,ఉప సర్పంచ్ అనిల్,సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,యాదయ్య,మాజీ డైరెక్టర్ పాండు,వార్డు మెంబర్లు ,నాయకులు మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**బొంరాస్‌పేట్,నవంబర్28,ప్రభాతవార్త :** నూతన మండలం దుద్యాల్‌లోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా తయారై విద్యార్థులకు పాఠ్యంశాలు బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా ఎన్ అజయ్,ఎంఈఓ గా శ్రీకాంత్‌గౌడ్,ఉపాధ్యాయులుగా ఆశోక్,నవీన్, రమేష్, మధులత, స్వాతిక, షేక్ ముడసర్,గణేష్,హరిప్రసాద్, రాఘవేంద్ర,అరుణ్‌కుమార్ విద్యార్థులకు బోధించారు.కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం మానస, కారస్పాండెంట్ శ్రీనివాస్‌గౌడ్,రాములు,ఉపాధ్యాయులు జయశ్రీ,లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గోన్న ఉపాధ్యాయులు

# తెలంగాణ ప్రభుత్వ పథకాలను దేశం అనుకరిస్తోంది

**-యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా

**యాలాల నవంబరు 28,ప్రభాతవార్త :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకూ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని,రైతులుధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు.సోమవారం యాలాల మండలంలోనిరాస్నం,ముద్దాయిపేట్ గ్రామాల్లో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి ప్రారంభించారు.కేంద్రాలలో నిర్వాహాకులుఎలాంటి అవినీతి,అక్రమాలకు పాల్పడకుండా ధాన్యాన్ని పారదర్శకంగా తూకాలు వేయాలని ఆయన సూచించారు.రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవడంలోతెలంగాణ సర్కార్ దేశంలోనే నెంబర్ వన్ అని ఆయన కొనియాడారు.తెలంగాణలో ప్రవేశ పెట్టిన పథకాలను దేశం అనుకరించడం హర్షనీయమన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ గన్నీ బస్తాలు సరఫరా చేయడం జరుగుతోలందని,రైతులు గందర గోళానికి గురి కాకుండా సెంటర్లలోనే అమ్ముకోవాలన్నారు.దళారీలను ఆశ్రయించి మోసాలకు గురి కావొద్దన్నారు.రానున్న రోజుల్లో గ్రామల రూపురేఖలు మారనున్నాయని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృషితో యాలాల మండలానికి ప్రభుత్వం ప్రత్యేక నిధుల కింద భారిగా నిధులు విడుదల చేసిందని బాలేశ్వర్ చెప్పుకొచ్చారు.ఒక్కో గ్రామ పంచాయతీకీ ఎమ్మెల్యే రూ.50 లక్షలు విడుదల చేయడం హర్షనీయమన్నారు.ఈ నిధులతో గ్రామల్లో కనీస,మౌళిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లం జరుగుతోందని ఎంపిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ప్రమీల,సర్పచులు మధుసూధన్‌రెడ్డి,సురేఖ కావలి,నాయకులు మెట్టి ఆశన్న ,జనార్దన్‌రెడ్డి కోటం, కావలి మధు,సాయిలు,మల్‌రెడ్డి,బిచ్చన్న, క్రిష్ణయ్యగౌడు,రాజురెడ్డి, కోటం, మహిళలు,రైతులు,ఎంపిటిసిలు రాములు దేవగారి,సుఖ్యానాయక్,పాల్గొన్నారు.

## హోరా హోరీగా అద్దె గదుల వేలం

**-అంచనాలను తలదన్ని ధర పెరిగిన పోటీదారులు**



**మొయినాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** హోరా,హోరిగా సాగిన మండల పరిషత్ అద్దె గదుల వేలం, సోమవారం మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ఉన్నటువంటి, దుకాణాలను భహిరంగ వేలానికి పిలుపినివ్వడంతో సోమవారం వేలంపాట నిర్వహించారు, మొత్తం 31 మంది వేలం పాటలో పాల్గోన్నారు. మొత్తం 12 దుకాణాలు వేలం వేయగా ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీడివో సంధ్య, మండల్ పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు, మొదటి దుకాణం నుండి 12 వ దుకాణం వరకు హోరా.హోరిగా పోటిపడ్డారు, ఒకరిని మించి మరోకరు, వేలం పాట పాడడంతో అత్యతధికంగా 7వ దుకాణం 24వేల మూడువందల రూపాయలకు వేలం పెరగడం అందరిణీ ఆచర్యానికి గురి చేసింది. మొత్తం 12 దుకాణాలలో మొదటి దుకాణం 5,800, కు మసేన్ షేక్, రెండవ దుఖాణాదారుగా నక్కలపల్లి గ్రామానికి చెందిన విఠలయ్య 4900లకు పాడారు, మూడవ దుకాణం మహమ్మద్ అఫ్‌సర్ 6000లకు, నాల్గవ దుకాణం పూసల పరమేష్ 7000, ఐదవ దుకాణం చిన్నమంగళారం కిష్టయ్య, 10,500లు, ఆరు గోవింద్, చిన్నమంగళారం 19300లకు, ఏడవ దుకాణం కె. పవన్‌కుమార్ మొయినాబాద్, 24,300, ఎనిమిదవ దుకాణం కె.శ్రీను తోల్కట్ట 21000లకు, 9వ దుకాణం హోటల్‌కోరకు పెద్దమంగళారం గ్రామం దప్పురాజు 21000లకు, పదోవ దుకాణం విక్రమ్ రెడ్డి అమ్డాపూర్ 20,200లకు, 11వ దుకాణం శ్రీరామ్‌నగర్ రాజు 22100, 12వ దకాణం హిమాయత్‌నగర్ గ్రామం కంజర్ల శేఖర్ 24,100లు వేలం పాటతో దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధికారులు, ఎంపీపీ నక్షత్రం జేవంత్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, చిన్నమంగళారం ఎంపీటీసి బట్టు మల్లేష్ తధితరులు పాల్గోన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం



బార్వాద్ గ్రామంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు,

### కోట్‌పల్లి మండలంలో

**కోట్‌పల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో సోమవారం నాడు జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచు వెంకటేష్‌యాదవ్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, అంబేద్కర్ యువజన నాయకులు అందరు అయన విగ్రహనికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి, సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్యస్ఫూర్తి ప్రదాత అని వారు పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సిములు, తాండ్ర ప్రవీణ్, పురుషోత్తం, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

### కొడంగల్‌లో



జ్యోతిభాపూలే వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**కొడంగల్,నవంబర్ 28ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిభాపూలే 132వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కొడంగల్‌లో ప్రజా సంఘాల నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించచారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత దేశ మహా మేధావుడు,విద్యాదాత,సంఘ సంస్కర్త భారత దేశానికి విద్య నేర్పిన మొదటి గురువు,మనుషులంతా ఒక్కటే అని తెల్పిన మహానుభావుడు మహాత్మా జ్యోతిభాపూలే అంటూ ఆయన సేవలను వారు కొనియాడారు.కార్యక్రమంలో కొడంగల్ బార్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,బీసీ సంఘం తాలూకా అద్యక్షులు భీమరాజు, రవీంద్రాచారీ,బాల్‌రాజ్,లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు సూర్యానాయక్,అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు యు.రమేష్ బాబు,ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు చంద్రయ్య,సాయిలు,స్వేరో తాలూకా అద్యక్షులు సాయిలు,వెంకట్ పాల్గొన్నారు.

# సిసి కెమెరాలు మూడో నేత్రంగా పని చేస్తాయి : కౌన్సిలర్



**మేడ్చల్ నవంబర్28,ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ.వార్డు బాసు రేగడి గ్రామంలో స్థానిక కౌన్సిలర్ మారేపల్లి రాజకుమారి సుధాకర్ ఆధ్వర్యంలో రాక్సీ రోలార్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం శివ ప్రకాష్ బాన్సల్, జాతిన్ బాన్సల్ సహకారంతో సోమవారం సిసి కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్,మేడ్చల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ నర్సింహారెడ్డితో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ మాట్లాడుతూ...తమ వార్డు అభివృద్ధి కొరకు అడగగానే సిసి కెమెరాల అందించడానికి ముందుకు వచ్చిన రాక్సీ కంపెనీ యాజమాన్యానికి గ్రామ ప్రజలు,వార్డు ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామని కౌన్సిలర్ తెలిపారు.సిసి కెమెరాలు ఉండడంతో ఎక్కడ ఏం జరిగిన వెంటనే తెలుసుకోవచ్చని గ్రామాలలో అవి మూడో నేత్రంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. .7వ.వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ ను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు బాలరాజ్,కో ఆప్షన్ సభ్యులు చిన్నపరెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కీరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఫిలిప్స్ ,కుండ భానుచందర్,బాస్ రెగాడి గ్రామపెద్దలు మాత్యాస్ రెడ్డి,శౌ రెడ్డి,భాస్కర్ ,కొమురయ్య, భిక్షపతి, ఐలయ్య,కుమార్,రవి,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పాటు కాల్వ కబ్జాలపై వస్తున్న ఆరోపణలో ఏమాత్రం నిజం లేదు

**-గతంలో మేము అమ్మిన భూమిలో ఎటువంటి పాటు కాలువ లేదు**

**-నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం**

**కొత్తూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలోని సర్వే నెం.19,20లలో ఏర్పాటు చేసిన గణపతి కాలనీ వెంచర్‌పై కొత్తూర్ యువకుడు శివచారి చేసిన ఆరోపణలతో ఎటువంటి నిజం లేదని గతంలో ఆ యొక్క భూమిని వెంచర్ కోసం విక్రయించిన రైతులు తెలిపారు. ఇది కేవలం శివచారి తన స్వార్ధ ప్రయోజనాల కోసం చేస్తున్న ఆరోపణలని, గతంలో మేము విక్రయించిన భూమిలో ఎటువంటి పాటు కాలువ లేదని, ఇప్పుడు మనుగడలో ఉన్న 10పిట్ల కాలువను కూడా తామే వెంచర్ యజమానితో మాట్లాడి ఏర్పాటు చేయించామని గతంలో ఈ పొలాలను విక్రయించినటువంటి గాలిగాని యాదయ్య, జంగగళ కృష్ణయ్య, కర్రోళ్ల సురేందర్ రైతులు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. గణపతి కాలనీలో పాటు కాలువ ఉన్నదని ఆరోపణలు చేసే శివచారికి ఆ పాట కాలువ మా పొలం దగ్గరే పుట్టలేదని, మా పొలాలకు పై వైపు ఉన్న భూముల్లో కూడా పాటు కాలువ ఉంటుందన్న విషయం తెలియదా లేక ఆ విషయాన్ని నిరూపించడానికి చేతకావడం లేదా అని ప్రశ్నించారు. ఒకవేళ నక్ష ప్రకారం సాయిరెడ్డి చెరువు నుండి కాశన్న కుంట వరకు పాటు కాలువ ఉంటే ఆ కాలువ ప్రయాణిస్తున్న అన్ని పొలాల్లో మున్సిపల్ వారు తీసుకునే చర్యలకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు.

### ఘట్‌కేసర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఇంటి నుంచి పనికి వెళ్లిన ఓవ్యక్తి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్‌కు చెందిన పెండం గిరీష్‌బాబు (42) బోర్‌వెల్ వ్యాపారం చేస్తుండేవాడు. ఈనెల 26న ఉదయం 8:45 గంటలకు పని మీద నాగోల్‌కు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన కుటుంబసభ్యులు అతని కోసం అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నూతన ఇంచార్జీకి నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శక్తివంచనతో పనిచేయాలని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి బూతుకు ఇద్దరి ఇంచార్జీల చొప్పున నియమించాలని టీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు మోండే కృష్ణయాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.... ప్రతి వందమంది కార్యకర్తలకు ఇద్దరు చొప్పున ఇంచార్జీలను నియమించామన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, టీఆర్ఎ స్ యువజన విభాగం అధ్యక్షులు కదల శ్రీశైలం, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, నాయకులు ఎమ్మె నరసింహా ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి

**-ఆలయ పునర్నిర్మానికి రూ.8 లక్షలు విరాళం**



హుబ్లినరేష్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతిఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని గాజీపూర్ సర్పంచ్ వీరప్ప అన్నారు.పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ గ్రామంలో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన మంతటి బసప్ప పెద్ద కుమారుడు హుబ్లి నరేష్ మొదటగా రూ.5 లక్షలు విరాళం అందజేసారు. సోమవారం హుబ్లిలో మరో రూ.3 లక్షలు గ్రామస్థులకు అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరప్ప, కో ఆప్షన్ సభ్యులు నసీర్, ఆలయ కమీటి చైర్మెన్ తడకల శ్రీనివాస్‌రెడ్డి, జె.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంత సమాజసేవకు వినియోగిస్తే వారి జీవితం సార్థకమవుతుందని అన్నారు. సమాజసేవే పరమార్థంగా భావించే వారిలో నరేష్ దంపతులు ఒకరని అన్నారు. నరేష్ దంపతులను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. హుబ్లిలో ఉంటున్న నరేష్ రేణుక దంపతులను గ్రామస్థులు సోమవారం శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో ఉపసర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ రవి, వెంకటయ్య, గుండప్ప, రాములు, సంగమేశ్వర్, అంజి, శీను తదితరులు ఉన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



బ్లింకర్స్‌ను ప్రారంభిస్తున్న పోలీసు అధికారులు

**మేడ్చల్ నవంబర్28,ప్రభాతవార్త :** మేడ్చల్ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మేడ్చల్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్ రావు అన్నారు.సోమవారం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మేడ్చల్ చెక్ పోస్టులో బ్లింకర్స్‌ను డిసిపి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేడ్చల్ ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ సిబ్బంది తమ సొంత ఖర్చుతో బ్లింకర్స్‌ను ఏర్పాటు చేయించడం అభినందనీయమని అన్నారు.మేడ్చల్ నుండి డబిర్ పుర్ దారిలో 7 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని డిసిపి శ్రీనివాస్ రావు తెలిపారు.గత 3నెలలతో పోల్చుకుంటే మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలనగర్ డిసిపి సందీప్,బాలనర్ ట్రాఫిక్ ఎసిపి చంద్ర శేఖర్ రెడ్డి,పెట్ బషిరాబాద్ ,ఎసిపి వివిఎస్ రామ లింగ రాజు, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ బిఎస్ఎస్ రెడ్డి,మేడ్చల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్‌లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలి : రమేష్ గౌడ్



పార్టీ కార్యకర్తలతో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్

**యాచారం, నవంబర్ 28 ప్రభాతవార్త** పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షేమ పథకాల రథసారధి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పార్టీలు, కులమతాలకతీతంగా గడప గడపకు అందుతున్న సంక్షేమ పథకాలను అందిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నల్లవెల్లి, కొత్తపల్లి, తక్కళ్లతండా, సింగారం, నానక్‌నగర్, అయ్యవారిగూడ గ్రామాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖల ఆధ్వర్యంలో సమావేశాలను నిర్వహించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజల్లో చైతన్యం, ప్రభుత్వ పథకాలపై ప్రజల ఆదరణ వంటి విషయాలపై పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు కాసాని రవి, కొంగళ్ల యాదగిరి, ఆర్. భాస్కర్, బోడ రాజు, పులినర్సింహ, బైకని శ్రీశైలం యాదవ్, వనం కిరణ్‌కుమార్, సభావత్ లక్ష్మణ్, ఒరుగంటి యాదయ్యగౌడ్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ అరవింద్

**యాలాల నవంబరు 28,ప్రభాతవార్త :** కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని యాలాల ఎస్ఐ,అరవింద్ హెచ్చరించారు.ఆదివారం అర్ధరాత్రి బెన్నూరు, విశ్వనాథ్‌పూర్ గ్రామాల శివారులోని కాగ్నా నది నుంచి ట్రాక్టర్‌లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకొని పోలీస్ సేష్టషన్‌కు తరలించారు.ఇటీవల కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి అక్రమార్కులు విచ్చల విడిగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో రాత్రి వేళల్లో పోలీసులు గట్టి నిఘా పెట్టడంతో రెండు ట్రాక్టర్‌ను పట్టుకున్నా రు.అదుపులోకి తీసుకొన్న ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ.తెలిపారు.

### శాసన మండలి చట్టసభకు ప్రశ్నించే గళాన్ని అందించాలి

**కొడంగల్,నవంబర్ 28ప్రభాతవార్త** శాసన మండలి చట్టసభలకు ప్రశ్నించే గళాన్ని అందించాలని ఉమ్మడి ఉపాద్యాయ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావు అన్నారు.జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ఐబిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో గెలిచిన వారు ఉపాద్యాయ,ఉద్యోగులకు బాసటగా నిలిచి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా బానిసలుగా మారిపోయారని అన్నారు.ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాద్యాయ సమస్యలపై ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారారని ఆరోపించారు.ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీఓతో భార్యభర్తలైన ఉపాద్యాయుల సమస్యలు తీరలేదన్నారు.సీపీఎస్ రద్దు చేయడం,ఓపీఎస్ పునరుద్దరణ జరుగలేదని పేర్కొన్నారు.ప్రతి నెల సకాలంలో ఉపాద్యాయ,ఉద్యోగులకు వేతనాలు అందడం లేదని,హెల్త్‌కార్డులు ఉన్నా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబందించిన నిధులు నేటికి లేకపోవడంతో ఉపాద్యాయులే స్వయంగా డబ్బులు పోగుచేసుకొని మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాల్సిన దుస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ,ఉపాద్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాడే వ్యక్తికి తమ మద్దుతు తెలుపాలని ఆయన కోరారు.సమావేశంలో ఎస్‌టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వేణు గోపాల్,జిల్లా నాయకులు శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్, శ్రీనివాస్, ఆశప్ప, తిరుమలేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు